# క్రీడల్లో పతకాలు సాధించిన వారికి వీసీ అభినందన



విద్యార్థినులను అభినందిస్తున్న టీకేకే రెడ్డి, అధికారులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన పవర్ లిఫ్టింగ్, రోలర్ స్కేటింగ్ జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను గురువారం జేఎన్‌టీయూ వీసీ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అభినందించారు. ఈ నెల 3నుంచి 8వరకు చెన్నైలో జరిగిన అఖిల భారత అంతర్ విశ్వ విద్యాలయాల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 84 కిలోల మహిళా విభాగంలో వాగేశ్వరి కళాశాల ఎంబీఏ విద్యార్థిని రంగువిరించి స్వప్నిక స్వర్ణ పతకం సాధించింది. గత నెల 23 నుంచి 25వరకు భోపాల్‌లో జరిగిన అఖిల భారత అంతర్ విశ్వ విద్యాలయాల రోలర్ స్కేటింగ్ పోటీల్లో జేఎన్‌టీయూహెచ్ సీఎస్ఈ మొదటి ఏడాది విద్యార్థిని బత్తుల సంజన కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. వారిని వీసీ అభినందించారు. కార్యక్రమంలో క్రీడల విభాగంకార్యదర్శి దిలీప్, అశోక్ పాల్గొన్నారు.

---

# జేఎన్‌టీయూహెచ్ తారల జాతీయ విజయం

## క్రీడాకారిణులకు వీసీ ఘన సన్మానం



పతక విజేతలను సత్కరిస్తున్న జేఎన్‌టీయూహెచ్ వీసీ కిషన్ కుమార్ రెడ్డి

కేపీహెచ్‌బీ, జూన్ 11 (ఆంధ్రప్రభ) : అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన జేఎన్‌టీయూహెచ్ విద్యార్థినులను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయిలో వర్సిటీకి పతకాలు రావడం గర్వకారణమని, ఉన్నత శిఖరాలు చేరుకునేందుకు క్రీడాకారులకు ఎల్లప్పుడూ పూర్తి ప్రోత్సాహం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. చెన్నైలో జరిగిన పవర్ లిఫ్టింగ్ 84 కేజీల విభాగంలో కరీంనగర్ వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని రంగూ విరించి స్వప్నిక వర్సిటీ చరిత్రలోనే తొలి స్వర్ణ పతకం సాధించి రికార్డు సృష్టించింది. భోపాల్‌లో జరిగిన రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో యూసీఈఎస్‌టీహెచ్ విద్యార్థిని బత్తుల సంజన కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో క్రీడా మండలి కార్యదర్శి ఎన్.ఎస్.దిలీప్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కోచ్ కౌశిక్, దామోదర్ పాల్గొని విజేతలను అభినందించారు.

---

**నవభూమి**

## జాతీయ స్థాయి పతకాలతో
# వర్సిటీకి గర్వకారణం

- ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారిణులకు ఘన సన్మానం
- పవర్‌లిఫ్టింగ్‌లో స్వప్నికకు స్వర్ణం.. వర్సిటీ చరిత్రలోనే తొలిసారి
- రోలర్ స్కేటింగ్‌లో మెరిసిన సీఎస్ఈ విద్యార్థిని సంజన
- వర్సిటీ నుంచి పూర్తి మద్దతు, ప్రోత్సాహం ఉంటుందని వీసీ హామీ

**జేఎన్‌టీయూహెచ్ వీసీ కిషన్ కుమార్ రెడ్డి**



భూమి శ్రీనివాస్ రెడ్డి, నవభూమి ప్రతినిధి, కూకట్ పల్లి, జూన్ 11: క్రీడల్లో జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం జేఎన్‌టీయూహెచ్‌కు ఎంతో గర్వకారణమని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పవర్‌లిఫ్టింగ్, రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లలో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన క్రీడాకారిణులను వీసీ కిషన్ కుమార్ రెడ్డి బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో మన విద్యార్థినులు పతకాలు తీసుకురావడం వర్సిటీకే గర్వకారణం. విద్యార్థులు భవిష్యత్తులో క్రీడల్లో మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి విశ్వవిద్యాలయం తరఫున పూర్తిస్థాయి మద్దతు, ప్రోత్సాహం ఎల్లప్పుడూ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జేఎన్‌టీయూహెచ్ చరిత్రలోనే తొలి స్వర్ణం.. కరీంనగర్‌లోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న కుమారి రంగూ విరించి స్వప్నిక పవర్‌లిఫ్టింగ్‌లో సత్తా చాటారు. ఈ నెల (జూన్) 03 నుండి 08 వరకు చెన్నైలోని హిందుస్తాన్ విశ్వవిద్యాలయంలో జరిగిన అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో జేఎన్‌టీయూహెచ్ తరఫున ఆమె ప్రాతినిధ్యం వహించారు. 84 కేజీల మహిళల పవర్‌లిఫ్టింగ్ విభాగంలో అద్వితీయ ప్రతిభ కనబరిచిన స్వప్నిక.. జేఎన్‌టీయూహెచ్ చరిత్రలోనే మొట్టమొదటి స్వర్ణ పతకాన్ని సాధించి రికార్డు సృష్టించారు. రోలర్ స్కేటింగ్‌లో సంజనకు కాంస్యం.. జేఎన్‌టీయూహెచ్ ప్రాంగణంలోని యూసీఈఎస్‌టీహెచ్‌లో బీటెక్ సీఎస్ఈ మొదటి సంవత్సరం చదువుతున్న కుమారి బత్తుల సంజన రోలర్ స్కేటింగ్ పోటీల్లో అదరగొట్టారు. గత మే 23 నుండి 25 వరకు భోపాల్‌లోని మానసరోవర్ గ్లోబల్ యూనివర్సిటీలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శనతో ఆమె కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నారు. విజేతలను సత్కరించిన ఈ సన్మాన కార్యక్రమంలో క్రీడా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్, ఎస్‌వీఈఎస్ సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, పవర్‌లిఫ్టింగ్ కోచ్ కౌశిక్, టీమ్ మేనేజర్ ఎస్. దామోదర్ తదితరులు పాల్గొన్నారు. అద్భుత విజయాలు సాధించిన అథ్లెట్లను వారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

www.navabhoomi.com
12 Jun 2026 - Page 2

---

# విద్యార్థులకు అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న జేఎన్‌టీయూహెచ్ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి

బాలానగర్: అఖిల భారత అంతర్ విశ్వ విద్యాలయ పవర్ లిఫ్టింగ్, రోల్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను జేఎన్‌టీయూహెచ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కిషన్‌కుమార్‌రెడ్డి గురువారం సత్కరించారు. 84 కేజీల మహిళ పవర్‌లిఫ్టింగ్‌లో స్వర్ణం, రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన క్రీడాకారులను ఆయన అభినందించారు. విశ్వ విద్యాలయం క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. వారు మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి సహాయ పడుతుందని ఆయన హామీ ఇచ్చారు. క్రీడా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. నల్లగొండ అశోక్, ఎస్‌వీఈఎస్ సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్‌రెడ్డి, వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డా. సీహెచ్. శ్రీనివాస్, పవర్ లిఫ్టింగ్ కోచ్ కౌశిక్, టీమ్ మేనేజర్ ఎస్. దామోదర్ అథ్లెట్లను అభినందించారు.